గురుకుల పాఠశాల తనిఖీ 3





ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
మంగళవారం। 26। ఆగస్టు। 2025 । పేజీలు 5





4 యూరియా కోసం రైతుల బారులు


## షెట్లూర్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### 17 మంది విద్యార్థులకు అస్వస్థత

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం షెట్లుర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు తిన్న అన్నం ఫుడ్ పాయిజన్ కావడంతో 17మంది విద్యార్థులు సోమవారం అస్వస్థతకు గురైయ్యారు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలోని బిచ్కుంద మండలం షెట్లుర్ ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. అస్వస్థతకు గురైన విద్యార్థులకు బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. దీనిపై అక్కడి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు స్కూల్లో 28 మంది విద్యార్థులు హాజరై ఉన్నారని అందులో కొంతమందికి 17 మంది కి మాత్రమే వాంతి కావడం జరిగిందని తెలిపారు. బాధితులకు మైరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం లేదని అందరూ ఆరోగ్యంగా ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. షెట్లూర్ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిందన్న విషయం





తెలుసుకున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఈఓ రాజు, తాసిల్దార్ వేణుగోపాల్, మరియు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులను పరామర్శించారు.

## వరద ప్రవాహంలో చిక్కుకున్న ఇద్దరు

### 40 గొర్రెలు కూడా

నిజాంసాగర్ ప్రజా జ్యోతి ఆగస్టు 25 నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ భాగాల నుంచి భారీగా వరద నీరు రావడంతో సోమవారం అధికారులు ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి మంజీర నదిలోకి విడుదల చేశారు. మహమ్మద్ నగర్ మండలంలోని మక్దూంపూర్ గ్రామానికి చెందిన అప్సర్ ఫాష, భండారి రాములు ఒక్కసారిగా నీరు రావడంతో నీటి ప్రవాహంలో 40 గొర్రెలతో పాటు వారు నీటి ప్రవాహంలో చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న డి.ఎస్.పి విట్టల్ రెడ్డి, సీఐ తిరుపతి, ఎస్సై శివకుమార్, రెవెన్యూ , ఫైర్, రెస్క్యూ టీం ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధికారులు నీటి విడుదలను నిలిపివేశారు. ఇద్దరు గొర్రెల కాపరులను, 40 గొర్రెలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు డిఎస్పి తెలిపారు. నది పరివాహక ప్రాంత ప్రజలు, పశుకాపరీలు అప్రమత్తంగా ఉంటూ ప్రవాహాల వైపు వెళ్ళరాదని అధికారులు హెచ్చరించారు.





## రూట్ మ్యాప్ పరిశీలన

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి పట్టణంలో గణేష్ పండుగ సందర్భంగా కలెక్టర్ మరియు ఎస్పీ నిమజ్జన ప్రారంభ స్థానం నుండి ముగింపు స్థానం (టేకిర్యాల్ చెరువు, దేవునిపల్లి పిఎస్ పరిధి) వరకు స్వయంగా పరిశీలించి, భద్రతా, సౌకర్యాల నిర్వహణలో ఏవైనా ఇబ్బందులు ఎదురవకుండా ముందస్తుగా గుర్తించి, తక్షణమే సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, ఎక్సైజ్, ఇతర సంబంధిత సిబ్బంది మరియు గణేష్ ఉత్సవ సమితుల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే నరసింహారెడ్డి, ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ కమిషనర్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా భూములకు పట్టాలు ఇవ్వాలి

గాంధారి ఆగష్టు 25 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని మతు సంగం శివారులో దళితులు, గిరిజనులు సాగుచేస్తున్న సుమారు 60 ఎకరాల భూమిపై భూస్వాములు దాడులు చేసి ఆక్రమించుకున్నారని బాధితులు ఆరోపించారు. ఈ భూములపై దరఖాస్తులు పెట్టుకున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం సర్వే జరపకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా భూములను చూడకుండా అధికారులు భూస్వాములకు తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు. మాకు న్యాయం చేయకుండా లంచాల ఆశలతో ఆలస్యం చేస్తున్నారు" అని రైతులు మండిపడ్డారు. ఇప్పటికే భూస్వాములు వందల ఎకరాలు అమ్ముకున్నప్పటికీ, మేము సాగు చేస్తున్న భూములను బలవంతంగా లాక్కుంటున్నారని వారు వాపోయారు. జేఏసీ ఆదేశాలపై ఎల్లారెడ్డి ఆర్డీవో భూమిని పరిశీలించి అర్హులైన వారికి ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, భూస్వాములు రాత్రికి రాత్రే పామ్ ఆయిల్ పంటలు నాటుతున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ భూమిని సర్వే చేసి మాకు హక్కులు కల్పించాలి. మేము వ్యక్తిగత దరఖాస్తులు ఇస్తున్నాం, వెంటనే హద్దులు చూపించి పట్టాలు ఇవ్వాలి" అని ధర్నాలో రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతిరామ్,



గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్, కమ్యూనిస్టు పార్టీ నాయకులు దేవి సింగ్, రాములు, గైన పెద్ద సాయిలు, గైన చిన్న సాయిలు, స్వామి, రాజన్న, మల్లేష్, శివరాజ్, గైన సాయవ్వ, చిర్ర సాయిలు, గైన సాయబు, నాగలక్ష్మి, భూపాల, సంగవ, భక్తుల హరిత, భూపాల, పెద్ద సంఘవ, అనసూయ, నైని స్వప్న, గైనీ ప్రమీల, భారతి, ఆవుసుల బాలకృష్ణ, గైనీ మౌనిలా, భానుచందర్, దావత్ ప్రకాష్, సభా దేవి సింగ్, ఇప్పుడు సమాన్ సింగ్, దేవి సింగ్, మాలోత్ జగ్రామ్, బానోత్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

రాజంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) జల్ జీవన్ %�ā% ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రాజంపేట కేజీబీవీ బాలికల వసతిగృహంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 230 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేయడంతో పాటు, వారికి ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జల్ జీవన్ %�ā% ఉమెన్ ఎంపవర్మెంట్ సొసైటీ సీఈఓ ఎం. రవికుమార్, డైరెక్టర్ వెంకటలక్ష్మి, మంజుల పాల్గొన్నారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీవాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రజావాణి కార్యక్రమం

రాజంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు, వినతిపత్రాలను స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్య, విద్య, మిషన్ భగీరథ, పోలీస్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.



## వెంటనే డీలర్ల కమిషన్ విడుదల చేయాలి

గాంధారి ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని రేషన్ డీలర్లు కమిషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ రేణుక చౌహాన్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ, "ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈనెల కమిషన్ కూడా జమ చేయకపోవడంతో అప్పులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం" అని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా కాకుండా, పాత పద్ధతిలోనే కమిషన్‌ను ఒకేసారి విడుదల చేయాలని డీలర్లు కోరారు. "మా సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, నిలిచిపోయిన కమిషన్ తక్షణమే విడుదల చేయాలి" అని వారు డిమాండ్ చేశారు. రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు, సెక్రటరీతో పాటు వివిధ గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బిక్కనూరు ఆగస్టు 25( ప్రజా జ్యోతి) భిక్కనూరు మండలం పరిధిలోని కంచర్ల మరియు అయ్యవారిపల్లి గ్రామంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ యమీమా ఆధ్వర్యంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటి పరిసరాలను స్ప్రేప్రేయింగ్ టీం కామారెడ్డి నుండి వచ్చి 50 ఇండ్లను సందర్శించి ఫీవర్ సర్వే మరియు లార్వా సర్వే నిర్వహించారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, ఈ వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, అందువల్ల దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయని, దోమతెరలు వాడాలని , సాయంత్రం కిటికీలు, తలుపులు మూసివేసి ఉంచాలని ,ఈ కాలంలో చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యల విస్తరణాధికారి వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్త శ్యామల, ఎం ఎల్ హెచ్ పి పూజ మరియు ఆశ సిబ్బంది పాల్గొన్నారు.

## డీజేలు నిషేధం

**ఎస్. ఐ ఆంజనేయులు**

గాంధారి ఆగష్టు 25 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలో రానున్న గణపతి ఉత్సవాల సందర్భంగా నిమజ్జన కార్యక్రమాలకు డీజేలు పూర్తిగా నిషేధించబడ్డాయి. ఈ నేపథ్యంలో మండలంలోని ఎనిమిది మంది డీజే యజమానులను గాంధారి తహసీల్దార్ రేణుక చౌహాన్ సమక్షంలో ఒక సంవత్సరం పాటు బైండోవర్ చేశారు అని ఎస్.ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన హెచ్చరిస్తూ, "నిమజ్జనం సందర్భంగా ఎవరైనా డీజేలు నడిపిస్తే కేసులు నమోదు చేసి, డీజే పరికరాలను సీజ్ చేస్తాం" అని స్పష్టం చేశారు

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 25 బీబీపేట మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నాడు ఫ్రెషర్స్ డేను జరుపుకున్నారు. నూతనంగా ఏర్పాటైన కాలేజీ కావడం, మొదటిసారి జరుగుతున్న ఫ్రెషర్ డే అవడం వలన విద్యార్థులు, అధ్యాపకులు అందరూ అట్టహాసంగా జరుపుకున్నారు. అధ్యాపకుల ఉపన్యాసాలు, విద్యార్థుల పాటలు, నృత్యాలతో కార్యక్రమం అంతా సందడిగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు అఖిల్, శ్రీకాంత్, నరేష్, వెంకటస్వామి, సురేందర్, సత్యనారాయణ, అనుపమ, లక్ష్మణ రావులు, విద్యార్థులు పాల్గొన్నారు






## మహా సుదర్శన యాగం

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25. బాన్సువాడ నర్సింగ్ కాలేజ్‌త్వరలో ప్రారంభం కానున్న బాన్సునాడ బీఎస్సీ నర్సింగ్ కాలేజీ లో వేద పండితులు ఈరోజు ఘనంగా మహా సుదర్శన యాగాన్ని నిర్వహించారుఉదయం పుణ్యావచనము, శ్రీ లక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి స్థాపన అంగరంగ వైభవంగా జరిపించారుయాగంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు హోమ గుండం వద్ద గణపతి, కలశపూజ, కంకణ ధారణ, నవగ్రహ పూజా అనంతరం సుదర్శన యాగం నిర్వహించి చివరగా పూర్ణాహుతి అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందించారుఅనంతరం నసురుల్లాబాద్ మండల కేంద్రంలో త్వరలో ప్రారంభం కానున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మహా సుదర్శన యాగంలో పాల్గొన్న పోచారం ఈ యాగంలో బాన్సువాడ, నసురుల్లాబాద్ మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థినిలు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సహాయం

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 25. (ప్రజాజ్యోతి)కామారెడ్డి జిల్లాలో బాధిత మహిళలు మరియు చిన్నారులకు న్యాయం, భద్రత, మనోధైర్యం కల్పించే లక్ష్యంతో భరోసా కేంద్రం విశ్వసనీయంగా సేవలందిస్తోంది. ఈ క్రమంలో సోమవారం, జిల్లా పరిధిలో ఫోక్సో కేసులలో బాధితులైన ఇద్దరికీ ఆర్థిక సహాయ చెక్కులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ %–%"ఈ ఆర్థిక సాయం ద్వారా బాధితులు పునరావాసం ప్రారంభించగలరని ఆశిస్తున్నాం. ప్రతి మహిళా మరియు బాలిక గౌరవంగా, స్వతంత్రంగా జీవించాలన్నదే భరోసా కేంద్రం యొక్క అభిలాష" అని అన్నారు. అలాగే, ఈ ఆర్థిక సహాయం విద్యా అవసరాలు, వైద్య చికిత్సలు వంటి ముఖ్యమైన అవసరాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి శ్రీ కె. నర్సింహా రెడ్డి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ కవిత మరియు ఇతర భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు ఫర్నిచర్ అందజేత

బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 25 బీబీపేట్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరిపడా ఫర్నిచర్ లేనందున ఛత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థపకులు డా. యం.పెరమాండ్లును అడగగా వెంటనే స్పందించి కళాశాల పరిస్థితిని చూసి వెంటనే తన ఆర్థిక సహాయంతో బిబిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 15 కుర్చీలు, 2 బీరువాలు, 2 ర్యాకులు, 5 టేబుల్లు, ఫ్యాన్లు ను అందించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల సాధన సమితి సభ్యులు డాక్టర్ తంగళ్ళపల్లి సంతోష్ గౌడ్, దేవునిపల్లి దేవరాజు మరియు కళాశాల ప్రిన్సిపల్ అఖిల్ అధ్యాపకులు, విద్యార్థులు యం.పెరమాండ్లు అడిగిన వెంటనే కళాశాల అవసరమైన వస్తువులు ఇప్పించినందుకు ఈ సందర్భంగా డా. యం. పెరమాండ్లు గారికి ధన్యవాదాలు తెలిపారు తన సహకారం మర్చిపోలేనిదని... ఈ సందర్భంగా కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అఖిల్ మరియు కళాశాల లెక్చరర్లు మరియు కళాశాల సాధన సమితి సభ్యులు తంగళ్ళపల్లి సంతోష్ గౌడ్, దేవునిపల్లి దేవరాజ్, విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



# చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా సబ్ కలెక్టర్ కిరణ్మయి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25. వినాయక చవితి పండుగను ప్రశాంతంగా, సామరస్యంగా జరుపుకోవాలని జిల్లా సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. సోమవారం జరిగిన పీస్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, గణపతి ఉత్సవాల నిర్వహణలో అధికారులు అన్ని విధాల సహకారం అందిస్తారని తెలిపారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అన్ని శాఖల అధికారులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. గణపతి ప్రతిమలను ఏ సైజులోనైనా, ఎక్కడైనా ప్రతిష్టించాలన్నా ముందుగా అనుమతి తీసుకోవాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యుత్ వాడకంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మరమ్మతుల కోసం విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం ఉత్సవాల సమయంలో ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, అయినప్పటికీ జాగ్రత్తలు తప్పనిసరి అని తెలియజేశారు. నిమజ్జనం సమయంలో క్రేన్ సాయంతో సురక్షితంగా నిమజ్జనం చేయాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని, పూజా కార్యక్రమాల సందర్భంలో మాత్రమే చిన్న పార్టీ సౌండ్ వాడుకోవచ్చని తెలిపారు. మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. గణపతి స్థలంలో ప్రజలకు అవసరమైన అన్ని అధికారుల ఫోన్ నంబర్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు, అధికారులు ప్రతి ఒక్కరితో సహకరిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ విట్టల్ రెడ్డి, సీఐ అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, ఎమ్మార్వో ఎంపీడీవో విద్యుత్ అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు పెద్దలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సదర్ సంఘం కార్యవర్గం ఎన్నిక

బీబీపేట్ ప్రజా జ్యోతి ఆగస్టు 25 బిబిపేట్ పట్టణ మున్నూరు కాపు సదర్ సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక పోచమ్మ గుడి ఆవరణలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సుతారి రవి, ఉపాధ్యక్షులుగా జక్కం రాజు, ఆది దుర్గయ్య ప్రధాన కార్యదర్శి కుర్ల లింగం, కోశాధికారి కుర్ల వెంకటేశం, సంయుక్త కార్యదర్శి సూరి సురేష్, సలహాదారులు పట్నాల లింగం, ఉప్పు నారాయణ,ఆది అంజయ్య, తోట రాములు, దంతుల స్వామి, తేలు నారాయణ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సుతారి రవి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి ప్రాథమిక సభ్యుల ఆశయాలు నెరవేర్చడానికి అందర్నీ సమన్వయ పరుస్తూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతూ పట్టణంలో సంఘానికి పేరు ప్రతిష్టలు తీసుకొస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులు పుర ప్రముఖులు మున్నూరు కాపు కుల బంధువులు పాల్గొన్నారు.

## నేడు ప్రాంగణ నియామకాలు

భిక్కనూరు ఆగస్ట్ 25 (ప్రజా జ్యోతి) తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణం కెమిస్ట్రీ భాగం ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ లో ఉద్యోగాలకు ఈనెల 26న ప్రాంగణ నియామకాలు చేపట్టబోతున్నట్లు కెమిస్ట్రీ విభాగం అధ్యక్షుడు డాక్టర్ బి సాయిలు సోమవారం తెలిపారు.సౌత్ క్యాంపస్ లో ఆర్గానిక్ కెమిస్ట్రీ విభాగంలో 2022,2023,2024 సంవత్సరాలలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులు నియామకులకు అర్హులు అని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ తమ ధ్రువీకరణ పత్రాలతో పాటు బయోడేటా మరియు ధ్రువీకరణ పత్రాల జిరాక్సు కూడా తీసుకొని 26 /8 /2025న ఉదయం 11:30 గంటలకు సౌత్ క్యాంపస్ కెమిస్ట్రీ విభాగానికి రావాలని తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు.

## పురాతన నిర్మాణాలు భావితరాలకు అందించాలి

**ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సదాశివనగర్ ప్రధాన కార్యదర్శి: విజయ్ కుమార్**



సదాశివనగర్ ఆగస్ట్ 25 (ప్రజాజ్యోతి) పురాతన కట్టడాలు భావితరాలకు అందించాలి తప్ప వాటిని కూల్చివేయడం సరికాదని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సదాశివనగర్ మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ విజయ్ కుమార్ అన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దాదాపు 600ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతిలోని హాథిరాం బాబాజీ మఠం కూల్చివేతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒకసారి పున:సమీక్షించుకోవాలని తెలియజేశారు. హాథీరాంజీ మఠానికి పెద్ద సంఖ్యలో బంజారాలు, సుగాలీలు, లంబాడీ భక్తులు భారతదేశం నలుమూలలాలో నుండి దర్శనం చేసుకోవటానికి వస్తారని అలాంటి మఠాన్ని కూల్చివేయడం పట్ల అక్కడి ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలని తెలిపారు. వెంకటేశ్వర స్వామితో పాచికలు ఆడిన స్వామివారి తొలి భక్తుడైన హతిరాం మఠం తొలగించడం సరికాదన్నారు. చరిత్రకు అద్దంపట్టే నిర్మాణాలను కాపాడాలని కానీ వాటిని కూల్చడం సరికాదన్నారు. పురాతన కట్టడాలు భావితరాలకు అందించాలి తప్ప వాటిని చరిత్ర నుంచి తొలగించడం కరెక్ట్ కాదని కొనియాడారు.

## డ్రైనేజీలో పడి ఒకరి మృతి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25. బాన్సువాడ నివాసుడైన గులాం జిలానీ తండ్రి పేరు రబ్బాని 47 సం ప్రతిరోజు బాన్సువాడలోని బార్లో పనిచేసుకుంటూ రాత్రి సమయంలో ఇంటికి వస్తుంటాడు అతనికి మద్యం త్రాగే అలవాటు కలదు. ప్రతిరోజు మాదిరిగానే గులాం జిలాని ఉదయం సమయంలో ఇంటి నుండి బార్లో పని చేయుటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు అప్పటినుంచి అతని కుటుంబ సభ్యులు అతని ఆచూకీ గురించి వెతికిన అతని జాడ తెలియలేదు ఉదయం సమయంలో ప్రెస్ కాలనీలో ఎర్రవాటి పోసిరాం ఇంటి ముందర మోరీలో గులాం జిలాని చనిపోయి ఉన్నాడని కాలనీవాసులు తెలుపగా గులం జిలాని భార్య అక్కడికి వచ్చి అట్టి శవం గులాబ్ జిలాని గారిదేనని గుర్తించినారు అయితే గులాం జిలాని రాత్రి సమయంలో బార్ లో పని ముగించుకొని త్రాగిన మైకంలో నడుచుకుంటూ ఇంటికి వస్తూ మార్గమధ్యలో ప్రెస్ కాలనీ లో గల ఎర్రవాటి పోసిరాం ఇంటి ముందర ఉన్న డ్రైనేజీలో ప్రమాదవశాత్తున పడిపోయి దానిలో ఉన్న నీటిలో ఊపిరి ఆడక చనిపోయినాడు అట్టి మోరీ లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున అట్టిశవము బయటకు కనబడలేదు ఇప్పుడు నీరు తగ్గినందున శవం బయటకు కనబడుచున్నది. దాంతో తదుపరి చట్టరీత్యా చర్యకై అతని భార్య యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది .

## గురుకుల పాఠశాల తనిఖీ



ఎల్లారెడ్డి ఆగస్టు 25,(ప్రజా జ్యోతి ) ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలను సోమవారం ఎల్లారెడ్డి ఆర్డీఓ పార్థసింహారెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు,సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం రాత్రి భోజన సమయంలో విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు.విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడగగా వారు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు. పాఠశాలలోని స్టోర్ రూమ్ ని పరిశీలించారు.

స్టోర్ రూమ్ లో పరిశుభ్రతను పాటించి క్రమ పద్ధతిలో అమర్చాలని సూచించారు. విద్యార్థులు పడుకునే గదులను పరిశీలించి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు ప్రబలకుండా సరైన శానిటేషన్ పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. సుమారు రెండు గంటల పైగా గురుకుల పాఠశాలలోనే తనిఖీ నిర్వహించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## షబ్బీర్ అలీ.. శంకుస్థాపన



భిక్కనూరు ఆగస్టు 25( ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండలంలోని సిద్ధ రామేశ్వర నగరంలో సోమవారం రోజు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ శంకుస్థాపన చేయడం జరిగింది.అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురించి అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రెండు లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నారని దీనిని అందరూ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.అదే విధంగా అన్ని ప్రభుత్వ పథకాలు అందరికీ అమలు అవుతున్నాయా అని అడిగారు అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ నిధులు సకాలంలో అందుతున్నాయా లేదా అని కనుక్కున్నారు . ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కరణ్ రెడ్డి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మి సీడ్స్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ

సదాశివనగర్ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) ఆశ అగ్రిసైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు తమ డిస్ట్రిబ్యూటర్స్ కి మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా మార్కెట్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ రాకేష్ యాదవ్ మాట్లాడుతూ.. మట్టి విగ్రహాలు పూజించి పర్యావరణాన్ని కాపాడాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తూ మండపాలు ఏర్పాటు చేసుకోవాలి : ఏఎస్పీ చైతన్యరెడ్డి

రాజంపేట ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల పరిధిలో ప్రతిష్ఠించే గణేష్ మండపాలను ఇతరులకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని ఏఎస్పీ చైతన్యరెడ్డి సూచించారు. సోమవారం రాజంపేట మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ గార్డెన్స్‌లో మండలంలోని వివిధ మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ%--% మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకొని నిబంధనలు పాటించాలి. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని గత సంవత్సరం మాదిరిగా శాంతియుతంగా నిర్వహిస్తే ఉన్న కేసులను కొట్టివేస్తాం. ఉత్సవాలను కులమత భేదాలు లేకుండా సామరస్యంగా జరుపుకోవాలి. అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వవద్దు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలి. ప్రతి మండప వివరాలు పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. మండపంలో ఇద్దరు బాధ్యతాయుత వ్యక్తులు ఎప్పుడూ ఉండాలి. విద్యుత్ కోసం తప్పనిసరిగా అధికారుల అనుమతి తీసుకోవాలి. డీజేలకు ఎక్కడా అనుమతి లేదు. మండపాలలో పేకాట, మద్యం నిషేధం. “ప్రతి ఒక్కరూ పోలీసు అధికారులకు సహకరించి, కలిసిమెలిసి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి. చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు” అని ఏఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భిక్కనూర్ సీఐ సంపత్‌కుమార్, రాజంపేట ఎస్సై దత్తాద్రి గౌడ్, విద్యుత్ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతుల బారులు





ఎల్లారెడ్డి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) రైతులు ఏరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని అన్ని సొసైటీలో యూరియా బస్తలు అవ్వడంతో సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎరువుల కోసం రైతులు ప్రైవేట్ దుకాణం వద్ద బారులుదీరారు. ప్రవేట్ దుకాణంలో యూరియా ఉందని రైతులకు తెలియడంతో ఉదయం 7 గంటల నుంచి షాపు ముందు గంటలకు నిరీక్షించిన యూరియా దొరకడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రైవేటు దుకాణం వద్ద కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు పూర్తిస్థాయిలో సక్రమంగా అందకపోవడంతో ఖరీఫ్ సాగుచేసిన వరి పంటతో పాటు వివిధ పంటలకు సకాలంలో యూరియా వేయకపోవడంతో దిగుబడి తక్కువగా వస్తుందని పలువురు రైతులు చెబుతున్నారు. మొన్నటి వరకు సొసైటీలలో పాస్ పుస్తకానికి యూరియా బస్సులు ఇచ్చారని రైతులు పేర్కొన్నారు. ఇప్పుడు సొసైటీ అధికారులకు యూరియా ఎప్పుడు వస్తుందని అడగగా కొందరు అధికారులు చెప్పలేమని చేతులెత్తేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### లిక్విడ్ కొంటేనే యూరియా

రైతులు మండలకేంద్రంలోని గ్రోమోర్ షాప్ వద్ద యూరియా కోసం రైతులు సోమవారం దుకాణానికి వచ్చారు. యూరియ కోసమని గ్రోమోర్ షాప్ కు వెళ్తే లిక్విడ్ పదార్థాలు కొంటేనే యూరియా ఇస్తామని కోర్రీలు పెడుతున్నారని, సర్వర్ ప్రాబ్లం ఉందని చెబుతున్నారని అందుకు అనుమానం వచ్చి, బ్లాక్ లో అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నారని మాకు అనుమానం వ్యక్తం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజులుగా తిరుగుతున్న ఒక్క యూరియా బస్తా ఇవ్వడం లేదని రైతులు తమ బాధను ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదని రైతులు బాధతో వేనుదిరిగారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి ఆగస్టు- 25,(ప్రజా జ్యోత) ఎల్లారెడ్డి మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్న సంఘం భవనంలో సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు గాదె తిరుపతి తెలిపారు. గత రెండు నెలల క్రితం అధ్యక్షుడుని ఎన్నుకోగా మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు .ఉపాధ్యక్షులు గా పెశెట్టి లక్ష్మీనారాయణ, పట్లోళ్ల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా గౌలపల్లి మల్లేశం, జాయింట్ సెక్రెటరీలుగా పటేల్ లక్ష్మణ్, బిట్ల రవి, నాగం దేవేందర్, బొల్లు రాజు, మామిడి రాములు, కోశాధికారిగా మైదాపు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా సల్ల రామచందర్, మంద్రు అంజయ్య, రాజన్న గారి నారాయణ, సిద్ధి రాములు, ఎర్ర సాయిలు,సలహాదారులుగా గాదె సత్తయ్య, మెరుగు అంజయ్య, పట్లోళ్ల శ్రీనివాస్, గోలి వసంతం, నక్క గంగాధర్, మామిడి రమేష్, పోశెట్టి వెంకన్న, యూత్ అధ్యక్షులుగా పడమటి దయాకర్, ప్రధాన కార్యదర్శిగా నాగం ఆదిత్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

## బోరు మోటార్ల చోరీకి విఫలయత్నం

### ఇద్దరిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన రైతులు




నాగిరెడ్డిపేట్,ఆగస్టు25((ప్రజాజ్యోతి) రైతుల వ్యవసాయ బావుల వద్ద గల బోరు మోటార్లను దొంగిలించే మూఠాను పట్టుకున్నట్లు ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన గౌస్ పాషా,మోసిన్ లు ఇద్దరు కలిసి సోమవారం సాయంత్రం సమయంలో నాగిరెడ్డిపేట మండలం బంజారా గ్రామా శివారులో గల కల్యాణ మండపం సమీపంలో రైతుల పంట పొలాల నుంచి వ్యవసాయ బోరు మోటార్లను దొంగిలించే ప్రయత్నం చేయగా,గ్రామానికి చెందిన కొందరు రైతులు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.దింతో తెనుగు రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు



ఇందల్వాయి మండల ( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు, 25 హై లెవెల్ బ్రిడ్జి పై నుండి ఆటో బోల్తా ఒకరికి తీవ్ర గాయాలు. ఇందల్వాయి మండలంలోని లింగాపురం హై లెవెల్ బ్రిడ్జ ఇటీవలే పూర్తయింది, కానీ ఆ బ్రిడ్జికి సంబంధించి ముందు భాగం, వెనుక భాగంలో సరైన మొరంపోయక పోవడంతో హై లెవెల్ బ్రిడ్జి ఎక్కాలంటే ఏడుకొండలు ఎక్కినట్టు ఉందని ఇందల్వాయి మండల ప్రజలు వాపోతున్నారు. ఇదిలా ఉండగా సోమవారం ఈ హై లెవెల్ బ్రిడ్జి పైకి ఆటోను ఎక్కించే సమయంలో ఆటో బోల్తా పడడంతో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రభుత్వం చర్యలు తీసుకుని సరైన మొరముతో రెండు వైపులా మరమ్మత్తులు చేయాలని ఇందల్వాయి మండల రూరల్ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బాన్సువాడ బస్టాండ్ నూతనంగా నిర్మించాలి



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 25. బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థలో చేరుకున్నందున నూతన భవనాన్ని నిర్మించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ సోమవారం డిపో మేనేజర్ సరితా దేవికి భాజపా నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతమున్న బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ శిథిలావస్థలో ఉందని దాన్ని కూల్చివేసి నూతన ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని. ఆర్టీసీ బస్టాండుకు ప్రయాణికుల రద్దీ ఎక్కువ కావడంతో ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బాన్సువాడ పట్టణ శివారులో మరో నూతన బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాలని బాన్సువాడ ఆర్టీసీ డిఎం కోరడం జరిగింది వెంటనే ఆర్టీసీ డిఎం స్పందించి బాన్సువాడ బస్టాండుకు మరమ్మతులు మరమ్మతులు చేపడుతున్నామని త్వరలో పూర్తి అవుతాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు చీకటి రాజు పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్ రామకృష్ణ పాశం భాస్కర్ రెడ్డి కొండని గంగారం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులే శ్రేష్టం

ఎల్లారెడ్డి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) వినాయక చవితి పండగ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్రం, ఐక్యూ ఏసి, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి గణపతుల తయారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మట్టి గణపలే శ్రేష్ఠమైనవి వాటిని పూజించడం వల్ల వాతావరణ కాలుష్యం ఉండదాని, భక్తి శ్రద్ధలతో పూజలు చేసుకోవాలే కానీ పర్యావరణానికి హాని చేయకూడదని,శబ్ద కాలుష్యం లేకుండా, మత్తు పదార్థాల జోలికి పోకుండా ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని అన్నారు. అనంతరం మట్టి గణపతులు తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. మట్టి గణపతులు తయారుచేసిన విద్యార్థిని, విద్యార్థులలో ప్రథమ ద్వితీయ, ప్రోత్సాహక బహుమతులకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ వి.శంకరయ్య, టీఎస్ కే సి ఇన్చార్జ్ శివకుమార్, సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ బి. అరుణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ ఎస్ చంద్రకాంత్, బాటనీ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. గోదావరి, ఎన్ ఎస్ ఎస్ మహిళా విభాగం ప్రోగ్రాం అధికారిణి రాణి, కళాశాల సూపరింటెంట్ వసంతలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ సిద్దురాజ్, డాక్టర్ గంగారెడ్డి, కృష్ణ ప్రసాద్, సంతోష్, మహమూద్, మోయిన్, స్వప్న, సురేశ్ రెడ్డి, కిరణ్ కుమార్, దశరథ్, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి



రామారెడ్డి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి) వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. గణపతి ప్రతిమలను రవాణా చేసే సమయంలో, విగ్రహ ప్రతిష్టాపన సమయంలో, నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల దృశ పోలీసులకు , అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.

## మొక్కులు చెల్లించుకున్న మాజీ జడ్పీటీసీ



నాగిరెడ్డిపేట్,ఆగస్టు25(ప్రజాజ్యోతి): వర్షాలు సమృద్ధిగా కురిసి పోచారం ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో నిండడంతో ప్రాజెక్ట్ వద్ద గల గంగమ్మ తల్లికి మొక్కులను సోమవారం మాజీ జడ్పీటీసీ ఉమన్నగారి మనోహర్ రెడ్డి చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పోచారం ప్రాజెక్టు వద్ద వెలసిన గంగమ్మ తల్లిని పోచారం ప్రాజెక్టు నిండు కుండలుగా నిండాలని ప్రతి సంవత్సరం 5 కొబ్బరికాయలతో మొక్కుకొని,ప్రాజెక్టు నిండిన అనంతరం 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని దాంట్లో భాగంగా ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కులు చెల్లించాడు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దయ్య,నాయకులు దుర్గారెడ్డి,రాజిరెడ్డి,హన్మంత్ రెడ్డి,మోతె శ్రీనివాస్,వంశీకృష్ణ గౌడ్,మంగలి యాదగిరి,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మికాంతం తదితరులు పాల్గొన్నారు.

## మండల జాగృతి కార్యవర్గం ఎన్నిక

నాగిరెడ్డిపేట్,ఆగస్టు25(ప్రజాజ్యోతి):నాగిరెడ్డిపేట మండల జాగృతి నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు.సోమవారం జిల్లా జాగృతి అధ్యక్షులు ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆదేశాల మేరకు మండల కమిటీని ఏర్పాటు చేశారు.మండల యూత్ అధ్యక్షుడిగా చీనూరు గ్రామానికి చెందిన బోయిని చరణ్ ,మహిళా అధ్యక్షురాలుగా మేకల పద్మ, ఎస్సీ అధ్యక్షుడు ఎల్లమల శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా జాకీర్, లు నియమించారు.

## ఎంపీపై అభిమానం చాటుకున్న కమల్



కమ్మర్ పల్లి ఆగస్ట్ 25,(ప్రజా జ్యోతి.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రక్తదాన శిబిరంలో కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కమల్ పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎంపీ అరవింద్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమల్ మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడు అని, అసాధ్యమైన పనులను సుసాధ్యం చేసే వీరుడని, ధర్మపురి ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది పేద పసిపిల్లల ప్రాణ ప్రదాత అని అన్నారు. నమ్మిన కార్యకర్తల కుటుంబాల సంక్షేమం కొరకు , సమస్యలో ఉన్న పేద ప్రజల కు ప్రతినిత్యం అండగా ఉండే నాయకుడు ధర్మపురి అరవింద్ అని అన్నారు.


## గణేష్ నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

రెంజల్, ఆగష్టు 25(ప్రజాజ్యోతి):

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు వెల్లడించారు. సోమవారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విజయ్ బాబు మాట్లాడుతూ గణేష్ నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండప నిర్వాహకులు సమన్వయంతో ఉండి భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయ్యారాదని చట్టబద్ధంగా ప్రభుత్వం నియమించిన నియమ, నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ విద్యుత్ సౌండ్, ఇతర విషయాలలో సామరస్యంతో ముందుకు సాగాలని కోరారు. ఉత్సవ నిర్వాహకుల ద్వారా వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామని ఎక్కడైతే రోడ్లు గుంతలుగా ఉన్నాయో వాటిని తత్కాలికంగా పూర్తి చేసి సౌకర్యంగా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యంగా కలిగించరాదని అధిక డిసెబెల్స్ గల స్పీకర్లు, డిజె సౌండ్ ల వలన గుండె జబ్బు గల వారికి ఇబ్బంది కలిగించరాదని హెచ్చరించారు. నిమర్జనం సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, మండపంలో రాత్రి కచ్చితంగా మండపనిర్వాకులు ఇద్దరు ఉండాలని మండపంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని, మండపాల వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. మండలంలో గల ప్రతి ఒక్క మండప నిర్వాహకులు మట్టితో తయారు చేసినటువంటి వినాయకులను పూజించి మన పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు అలాగే ప్రతి గణేష్ విగ్రహ ప్రతిమల ఏర్పాటుకు ఆన్లైన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రమోహన్, రాజు, ఎంపీడీవో కమలాకర్, పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ తాజా మాజీ సర్పంచులు ఏకార్ పాషా, రాఘవేందర్, రాజు, గ్రామ పెద్దలు నితిన్, రాఘవచారి, సంతోష్, సురేష్, పోలీస్ సిబ్బంది యువకులు తదితరులు పాల్గొన్నారు.



# చెక్కులు పంపిణీ



సిరికొండ: ఆగస్టు, 25 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పుట్టినరోజు సందర్భంగా సిరికొండ మండల బిజెపి కార్యకర్తల వైద్య ఖర్చులు, గృహప్రవేశాలకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. బొక్కల భూమేష్ తాళ్ల రామడ్గు 1లక్ష, గవ్వల గంగాదాస్ హుస్సేన్ నగర్ 25 వేలు, బూస రాజేశ్వర్ తూంపల్లి 12 వేలు, కామన్ కిరణ్ సిరికొండ 20వేలు, కొండూర్ మైపాల్ హుస్సేన్ నగర్ 20వేలు, మందముల రణధీష్ రావుట్ల 20వేలు, రాసబోయిన ప్రశాంత్ హుస్సేన్ నగర్ 20వేలు, ఎంపీ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు గుర్రం సంజీవరెడ్డి, బూసరాజు, మండల ప్రధాన కార్యదర్శి ధర్మల్లి బాబూరావు, బచ్చు మారుతి, అయినాల ఒడ్డెన్న, కామాని కిరణ్ వావిలాల అజయ్, మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం



రెంజల్, ఆగష్టు 25(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రెంజల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యోగేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పెన్నులు, పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రెంజల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యోగేష్ మాట్లాడుతూ ఎందరో చిన్న పిల్లలను తన సొంత పిల్లల గా భావించి మానవ దృక్పథంతో సొంత డబ్బులతో వైద్యం చేయించి పిల్లల నిండు ప్రాణాలు కాపాడారని గుర్తు చేశారు . నిజామాబాద్ జిల్లా రైతులు ఇబ్బందులు, సమస్యలను దృష్టిలో పెట్టుకుని రైతులను ఆదుకోవాలని దృఢ సంకల్పంతో ఎప్పటికీ చిరకాలం గుర్తుండేలా రైతుల సమక్షంలో లిఖితపూర్వకంగా హామీ తో వాగ్దానం చేసి త్వరలోనే రైతుల కళ్ళలో ఆనందాలను నింపే విధముగా పసుపు బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారని పేర్కొన్నారు.రెంజల్ మండలం లోని పలు గ్రామాల సమస్యలను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధి కొరకు మండలంలోని బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తల అందరి సహకారంతో నిధులు రాబట్టి గ్రామాలలో సమస్యలు, అభివృద్ధి పనులు చేపట్టుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మేక సంతోష్, బీజేవైఎం అధ్యక్షులు అజామ్, మేము సైతం సేవ సంస్థ వ్యవస్థాపకులు రఘుపతి లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాలో పోషక విలువలు ఎక్కువ

సిరికొండ: ఆగస్టు, 25 (ప్రజా జ్యోతి) నానో యూరియాలో పోషక విలువలు ఎక్కువ మండల వ్యవసాయ అధికారి. సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో సోమవారం సిరికొండ వ్యవసాయ అధికారి (ఏవో) నర్సయ్య, ఇ ఫ్కో( ఐ ఎఫ్ ఎఫ్ సి ఓ) కంపెనీ జిల్లా మేనేజర్ సాయి శివరామకృష్ణ ఎండిఓ కృష్ణ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నానో యూరియా గూర్చి రైతులతో మాట్లాడుతూ.. రసాయన ఎరువులకు దీటుగా నానో యూరియా తో ప్రయోజనాలు, నానో తో పర్యావరణ పరిరక్షణ, పోషక విలువల సామర్థ్యం. నేలకు, పంటకు మేలు. నానో యూరియా వాడడానికి రైతుల్లో చైతన్యం రావాలి అని అన్నారు. రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి. నాను యూరియాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని, రైతులకు క్షేత్రస్థాయిలో సదస్సు నిర్వహించారు. నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజనకరంగా నానో యూరియాని రైతులు వాడాలి అని అన్నారు. నానో యూరియా అనేది నానో టెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు దీనిని వాడడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు. సాంప్రదాయ యూరియా వాడడం వల్ల పర్యావరణ కాలుష్యం, భూగర్భ జల వనరులకు ఇబ్బంది. కలగడమే కాకుండా, నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందని అన్నారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల, ఇది మట్టి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుంది అన్నారు. అధిక దిగుబడితో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను ఖండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు. నానో యూనియన్ వల్ల రవాణా నిల్వ చేయడం సులభతరం అన్నారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు దీటుగా నానో ఎరువులు పనిచేస్తున్నాయన్నారు. సాంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలైన పర్యావరణానికి హాని చేస్తుందని రసాయన యూరియా అధిక వాడడం వల్ల పొటాష్, ఫాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని, నత్రజనిని వేగంగా విడుదల చేసే సాంప్రదాయ యూరియా కంటే నానో యూరియాని వాడాలి. సారవంతమైన నేలను కాపాడుకోవడానికి నానో ఎరువుల వాడకం మంచిది అని వారన్నారు. సారవంతమైన నేలను కాపాడుకోవడానికి నానో ఎరువులు వాడక మంచిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరికొండ వ్యవసాయ అధికారి నర్సయ్య, ఇప్కో జిల్లా మేనేజర్ సాయి శివరామకృష్ణ, ఎండిఓ హరికృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చీమన్‌పల్లిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

సిరికొండ: ఆగస్టు, 25( ప్రజా జ్యోతి) చీమన్ పల్లిలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. సిరికొండ మండలం చీమన్ పల్లి మంలో నూతనంగా వచ్చిన 10 రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. రేషన్ కార్డులు తీసుకున్న బాధితులు మాట్లాడుతూ.. రేషన్ కార్డు అంటే ఆహారంతో సమానం వీటిని మా కందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మెన రాజు, మాజీ సర్పంచ్ జితేంద్ర సింగ్ ఠాగూర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బాదే ప్రవీణ్, క్యాతం రఘుపతి రెడ్డి, నందిలాల్ సెక్రెటరీ కరోబార్ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

